విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీ రూ. 61.39 కోట్లు జమ

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్



విశాలాంధ్ర-ఏలూరు: పొదుపు సంఘాలకు ఆర్థిక పురోగతికి సున్నావడ్డీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. శుక్రవారం 2022-23 సంవత్సరానికి నాలుగో విడతగా రాష్ట్రంలో 1,05,13,305 మందికి వై.ఎస్.ఆర్. సున్నావడ్డీని ముఖ్య మంత్రి జగన్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో రాష్ట్రస్థాయిలో నాలుగోవిడత వై.ఎస్.ఆర్. సున్నావడ్డీ పథకం కింద రూ. 1,353.76 కోట్ల వడ్డీని రీయింబర్స్ మెంట్ చేస్తూ పొదుపు సంఘాలకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళా సంఘాల లబ్ధిదారులతో వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ 2022-23 నాలుగో విడత కింద ఏలూరు జిల్లాలో 45178 పొదుపు సంఘాలు 467062 మంది సభ్యులకు రూ. 61.39 కోట్లు నేరుగా బ్యాంకుల ద్వారా సంఘ అప్పు ఖాతాలకు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘ సభ్యులకు రూ. 61.39 కోట్లు జిల్లా చెక్కును కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విజయరాజు, మెప్మా పిడి ఇమ్మానియేల్, లీడ్ డిస్టిక్ మేనేజరు నీలాద్రి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రైతులకు ప్రభుత్వానికి ఉపయోగపడే విధంగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వ హిస్తానని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పోలవరం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఆరేటి శాంత కుమారి పేర్కొన్నారు. శుక్రవారం కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ వద్ద పోలవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఆరేటి శాంత కుమారి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి, వారు పండించే పంట పొలాల రహదారుల అభివృద్ధికి, రైతులు పండించిన పంట నిలువ చేసుకోవడానికి అవసరమయ్యే గోదాముల ఏర్పాటుకు పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ తాను జిల్లా పరిషత్ చైర్మన్ అయిన తర్వాత పోలవరం నియోజకవర్గానికి 9 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలను గుర్తించి, పార్టీలో మంచి ఉన్నతమైన పదవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని కొనియా డారు. అనంతరం శాంతకుమారితో పాటు వైసుం చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ గంజిమల రామారావు, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు సంకు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆజాదిక అమృత్ ఉద్దేశాలకు విస్తృత ప్రచారం కల్పించాలి

- శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్

విశాలాంధ్ర-తణుకు: ఆజాది క అమృత్ ప్రధాన ఉద్దేశాలను ప్రజలందరూ అర్థం చేసుకునేలా అధికారులు, రాజకీయ నాయకులు, సేవాసంస్థలు, వాణిజ్య సంస్థలు అందరూ కృషి చేయాలని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు. తణుకు మునిసిపల్ పరిధిలోని 24 వ వార్డులో మునిసిపల్ కమీషనర్ పర్యవేక్షణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యువతతో ర్యాలీ నిర్వహించి ఆజాదికా అమృత్ కార్యక్రమ వివరాలు రవీంద్ర నాథ్ తెలిపారు. స్వాతంత్రం సిద్ది, ఉద్యమ నాయకుల స్ఫూర్తి ఒక అమృతం అన్నారు. ఈ స్ఫూర్తి నేటి యువతరానికి తెలియ చేయాలని, ప్రతీ ఒక్క పౌరుడు సమాజంలో బాధ్యతతో మెలిగేలా చేయాలని రవీంద్రనాథ్ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మంగిన సూర్య, మార్కెట్ కమిట చైర్మన్ నత్త కృష్ణవేణి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ లు, వివిధ రంగాల ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సేవలు అమూల్యం

విశాలాంధ్ర -భీమవరం: పట్టణాభివృద్ధిలో మున్సిపల్ కార్మికుల పాత్ర ఎంతో ఉందని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల అన్నారు. మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆమెకు ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారి మల్లేశ్వరరావు తదితరులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గాలులతో నేలకొరిగిన చెట్టు.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఈదురు గాలులతో పాటు వర్షం కురవ డంతో శుక్రవారం ఉంగు టూరు ఆయుర్వేద ఆసుపత్రి సమీపంలో ఓ చెట్టు నేలకొరిగింది. ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చు కున్నారు. ఈ రహదారి గుండా ప్రజలు, విద్యార్థులు ఎక్కువగా వెళ్తూ ఉంటారు. చెట్టు పడిపోయిన సమయంలో వర్షం కురవడం వల్ల ప్రజలు ఎవరూ బయటకు రాలేదు. దీంతో ప్రమాదం తప్పింది. రోడ్డుపైకి చెట్టు పడిపోవటం వలన రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఉంగుటూరు గ్రామ సర్పంచి బందారు సింధు మధు బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి కాకర్ల వెంకట గిరిధర్ సంఘటన ప్రాంతానికి వచ్చారు. యుద్ధప్రాదిపతిన జెసిబి తో రోడ్డుపై ఉన్న చెట్టును తొలగించారు.

ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలి



విశాలాంధ్ర - గణపవరం: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023లో భాగంగా జిల్లాస్థాయి రాండమ్ చెకింగ్ నిమిత్తం గణపవరం మండలంలో గణపవరం, మొయ్యేరు గ్రామపంచాయతీలు ఎంపిక అయ్యాయి. శుక్రవారం ఎంపికైన గ్రామపంచాయతీలు పరిశీలన చేసి నిర్ధారించుటకు గాను స్టేట్ టీం సభ్యులైన అజయ్, డి పి ఆర్ సి టీం సభ్యులు ఏడ్వార్డ్, రత్నాకర్ పరిశీలన చేసినట్లు గణపవరం ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి తెలిపారు. పారిశుధ్య నిర్వహణ లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంగా పరిశీలన చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, పంచాయతీ విస్తరణ అధికారి పల్లి వెంకట సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి గ్రేడ్1 డి. శివ రామ ప్రసాద్, మొయ్యేరు గ్రామ సర్పంచ్ దూళ్ళ కుటుంబరావు, పంచాయతీ కార్యదర్శి ఎం. అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు షాక్

- 9 ఏళ్ల క్రితం నాటి వినియోగంపై ట్రూ అఫ్ చార్జీలు
- నాలుగేళ్ల క్రితం బొగ్గు ధరలకు అనుగుణంగా అదనపు వడ్డింపులు
- ఆగస్టు విద్యుత్ బిల్లులు చూసి గుండెలు బాదుకుంటున్న వినియోగదారులు

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: వేసవి వెళ్లి వర్షాలు మొదలయ్యాయి. విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. ఆగస్టులో వినియోగదారులకు అందుతున్న బిల్లులు షాకుల మీద షాకులిస్తున్నాయి. విద్యుత్ వినియోగం అధికంగా ఉన్న ఏప్రిల్, మే మాసాల కన్నా ఇప్పటివరకు బిల్లులు దాదాపు రెట్టింపు ఉంటున్నాయి. ఈ బిల్లును చూసి వినియోగదారులు గుండెలు బాదుకుంటున్నారు. తామెంత విద్యుత్తును ఇప్పుడు వాడేశామా అంటూ కుటుంబ సభ్యులపై విరుచుకుపడుతున్నారు. గతంలో ఎప్పుడూ రాని మొత్తంలో ఈసారి విద్యుత్ బిల్లులు ఎందుకు వచ్చాయో తెలియక సతమతమవుతున్నారు.

2014-2019 మధ్య వినియోగంపై చార్జీలు : 2014-19 మధ్య ఐదేళ్ల కాలంలో వినియోగించిన విద్యుత్ పై ట్రూ అప్ చార్జీలు విధించారు. యూనిట్‌కు 7 పైసలు చొప్పున వసూలు చేయాలని నిర్ణయించారు. 60 మాసాలకు సంబంధించిన విద్యుత్ బిల్లులు మొత్తంపై ట్రూ అప్ చార్జీలను 18 వాయిదాలు ద్వారా వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. 60 మాసాలకు సంబంధించిన మొత్తం విలువను లెక్క కట్టారు. ఇందులో దీనిని 18 భాగాలుగా చేశారు. ఆగస్టు నుంచి 18 మాసాల పాటు ఒక్కో భాగాన్ని బిల్లులో కలిపి వసూలు చేయడానికి పథకం సిద్ధం చేశారు.

2017 నాటి బొగ్గు ధరలకు అనుగుణంగా : 2017 జూలైలో దేశవ్యాప్తంగా బొగ్గు కొరత ఏర్పడింది. దీంతో బొగ్గును పలు దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఈ కారణంగా థర్మల్ విద్యుత్ ఉత్పాదక వ్యయం పెరిగింది. అప్పట్లో ఈ పెరుగుదలను పెద్దగా పరిగణలోకి తీసుకోలేదు. ఇటీవల విద్యుత్ సంస్థల నష్టాలపై జరిగిన సమీక్షలో ఈ విషయం తేలింది. అంతే ప్రభుత్వం ఒక్క ఉదుటున నిర్ణయం తీసుకుంది. ఆరేళ్ల క్రితం 2017 జూలైలో అదనపు ధర చెల్లించి బొగ్గు కొనుగోలు చేసి థర్మల్ విద్యుత్ సంస్థల్లో విద్యుత్ ఉత్పత్తి చేసినందున సాధారణ బొగ్గు ధరలకు తామధికంగా చెల్లించిన ధరకు మధ్యగల వ్యత్యాసాన్ని లెక్కగట్టి వినియోగదారుల నుంచి వసూలు చేయాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ఆ నెలలో వినియోగించిన విద్యుత్ పై యూనిట్ కు 62 పైసల చొప్పున ఫ్యూయల్ అండ్ పర్చేస్ అడ్జస్ట్మెంట్ క్రింద ఈనెల బిల్లులో కలిపేశారు. దీన్ని ఎఫ్ పిపిసి (ఇంధన సర్దుబాటు చార్జీలు)ఏ 1 గా చూపించారు. ఇదే తరహాలో 2023 మేలో వేసవి ఎద్దడి తీవ్రంగా ఉంది. సాధారణ వినియోగం కంటే ఎక్కువ విద్యుత్తును జనం వాడారు. అవసరమైన విద్యుత్తును ప్రైవేటు విద్యుత్ సంస్థల నుండి అధిక మొత్తం చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసింది. మే నెలకు సంబంధించి బిల్లులు జూన్ లో జారీ చేశారు. ఇప్పుడు సాధారణ ఉత్పాదక వ్యయానికి మేలో విద్యుత్తు కొనుగోలుకు చెల్లించిన అధిక ధరకు మధ్య వ్యత్యాసాన్ని ఎఫ్ బి పి సి ఏ 2 గా ఆగస్టు బిల్లులో కలిపేశారు. ఈ ఏడాది మేలో వినియోగించిన విద్యుత్తుకు సంబంధించి ప్రతి యూనిట్ కు 40 పైసలు అదనంగా ఆగస్టు బిల్లులో కలిపి జారీ చేశారు.

పి.ఆర్.సి భారం కూడా వినియోగదారులపైనే : ఇప్పటికే విద్యుత్ బిల్లు చూసి వినియోగదారులు తలలు బాదుకుంటుంటే వచ్చేనెల నుంచి మరో అదనపు భారం తప్పేటట్టు లేదు. జీతాల పెంపు, అదనపు ఆర్థిక సదుపాయాల కోసం విద్యుత్ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చారు. వాస్తవానికి బుధవారం అర్ధరాత్రి నుండి ఈ సమ్మె జరగాలి. చివరి నిమిషంలో యూనియన్ నాయకులతో జరిగిన చర్చలు ఫలించాయి. విద్యుత్ ఉద్యోగులు సమ్మె నోటీసును విరమించుకున్నారు. ఇందు కోసం ప్రభుత్వం వారికి పి .ఆర్ సి శాతం ఫిట్ మెంట్ కు అంగీకరించింది. ఈ కారణంగా విద్యుత్ ఉద్యోగుల జీతాలు ఇతర అలవెన్సులు పెరుగుతాయి. సహజంగానే ఇది విద్యుత్ సంస్థలపై అదనపు భారం పడుతుంది. అయితే ఈ భారాన్ని కూడా వినియోగదారులే భరించాలి. ఈ మేరకు వచ్చే నెల విద్యుత్ బిల్లులో అదనంగా పి.ఆర్.సి చార్జీల పేరిట వడ్డింపులు తప్పవని అధికారులు అనధికారికంగా సమాచారం తెలిపారు.

ఫిష్ ఆంధ్ర ఔట్ లెట్స్ ఏర్పాటుకు లబ్ధిదారులు ఆసక్తి చూపాలి

- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-ఉండి: ఫిష్ ఆంధ్ర ఔట్ లెట్స్ ఏర్పాటుకు లబ్ధిదారులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శుక్రవారం ఉండి మండలం కోట్ల ఫంక్షన్ హాల్ సమీపంలో ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్ ను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులను ప్రోత్సహించేందుకు ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్స్ ఏర్పాటుకు ప్రభుత్వం 40 - 60 సబ్సిడీతో రుణాలు అందజేస్తున్నామ న్నారు. జనరల్ లబ్ధిదారులకు 40శాతం, ఎస్‌సి, ఎస్ టి, బీసీ మహిళా లబ్ధిదారులకు 60 శాతం సబ్సిడీతో రుణాలను అందజేస్తు న్నట్టు తెలిపారు. మత్స్య ఉత్పత్తుల అమ్మకాల ద్వారా ఆ వర్గాల ప్రజలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొలుత ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్ లబ్ధిదారుడు వి. నాగ శివప్రసాద్ జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహ రాజు, జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్‌విఎస్ ప్రసాద్, ఎఫ్డిఓ వివేక్, వి ఎఫ్ ఏ అసిస్టెంట్లు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన వైద్య కళాశాల నిర్మాణ పనుల పరిశీలన

- సెప్టెంబరు 1న వైద్య కళాశాల తరగతులు ప్రారంభానికి సిద్ధం
- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న నూతన వైద్య కళాశాల స్టూడెంట్స్ హాస్టల్, డియంహెచ్‌ఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా (2023-24) సెప్టెంబరు 1వ తేదీనుండి యంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తున్న దృష్ట్యా యుద్ధప్రాతిపదికన మెడికల్ కళాశాల, హాస్టల్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో తరగతి గదులు, ల్యాబ్, అధునిక వసతులతో నిర్మించిన గదులను, కిచెన్, హాస్టల్స్ రూమ్స్, టాయి లెట్స్, వాటర్ పైపింగ్ సిస్టం, ఎలక్ట్రిసిటీ తదితర నిర్మాణ ఏర్పాట్లు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవ నాల నిర్మాణం 90 శాతం పూర్తయ్యాయని చిన్నచిన్న మైనర్ పనులు ఉన్నాయని అవి త్వరలో పూర్తవుతాయని తెలిపారు. మెడికల్ కళాశాలలో 150 మంది విద్యార్థులు చదువుకునే విధంగా భవనాల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. అనంతరం డియంహెచ్‌ఓ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎపియంఎస్ఐడిసి ఎస్ఇ డి. బలరామ్ రెడ్డి, డియంహెచ్‌ఓ డా. ఆశ, సూపరింటెండెంట్ శశిధర్, కాలేజి ప్రిన్సిపల్ డా. విజయ కుమార్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, డిఐఓ డా. నాగేశ్వరరావు, తహశీల్దారు సోమశేఖర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎండిమిర్చి రైతులకు ప్రయోజనం కలిగించేందుకు చర్యలు

- యాక్సిస్, ఐటీసీ సంస్థల సహకారంతో ఎండిమిర్చి కొనుగోళ్ళు
- సస్యరక్షణపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - లింగపాలెం : దిగుబడులు లేక పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక నష్టాలను ఎదుర్కొంటున్న ఎండు మిర్చిని పండిస్తున్న రైతులను ఆదుకోవటానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించ బడుతున్న యాక్సిస్ అభివృద్ధి సంస్థ చర్యలు చేపట్టింది. ఈ సంస్థ ఐటీసీ సంస్థను కలుపుకుని పంట వేయటం నుంచి కొనుగోళ్ళు చేసే వరకు రైతులకు అండగా ఉంటుంది. ఏలూరు జిల్లాలో ఈ ఏడాది నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్టు ఈ సంస్థలకు చెందిన అధికారులు వెల్లడించారు. ఏలూరు జిల్లాలో ఎండుమిర్చి పంటకు లింగపాలెం మండలంలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ మండల కేంద్రంగా ప్రతీ ఏటా వేలాది ఎకరాలలో పండిస్తుంటారు. దిగుబడులు ఆశాజనకంగా ఉంటే గిట్టుబాటు ధర రాకపోవటం, ధర గిట్టుబాటుగా ఉంటే దిగుబడులు లేకపోవటం వల్ల మిర్చి రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారు. వరుసగా రెండేళ్ళు నష్టాలనే చవిచూస్తున్నారు. ఇటువంటి పరిస్థితులపై యాక్సిస్, ఐటీసీ సంస్థలు దృష్టిపెట్టాయి. గుంటూరులోని ఎండిమిర్చి మార్కెట్ యార్డు నుంచి అంతర్జాతీయ మార్కెట్ ధరను రైతులకు ఇస్తారు. దళారీల ప్రమేయం లేకుండా రవాణా, సంచులు, మార్కెట్ యార్డుకు తెచ్చినందుకు కమీషను తదితర ఖర్చులు రైతులపై పడటం వల్ల క్వింటాకు దాదాపు రూ. 1500లు నష్టం వస్తుందని ఈ సంస్థలు గుర్తించాయి. ఇటువంటి నష్టాలు లేకుండా ఐటీసీ సంస్థ నేరుగా రైతు వద్దకు వచ్చి పంట కొనుగోలు చేస్తుంది. పంట పండించే విధానం, నాణ్యమైన ఉత్పత్తులు సాధించే పద్ధతులపై ఈ సంస్థల అధికారులు గ్రామాలలో పర్యటించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా పంట పండించాలని వివరిస్తున్నారు. ధర్మాజీగూడెంలో నిర్వహించిన అవగాహన సదస్సులో యాక్సిస్ అభివృద్ధి సంస్థ అధికారి ఎం.ఎస్.సుబ్బారావు, ఐటీసీ సంస్థ సీనియర్ మేనేజర్ అమరేంద్రరెడ్డి, మేనేజరు దొరబాబు, ఫెడ్‌ప్రొడ్యూస్ కంపెనీ సీఈఓ ఎ.సామ్యూల్ పాల్గొని రైతులకు సూచనలు చేశారు.

17,18 తేదీలలో జరిగే ప్రచార జాత విజయవంతం చేయండి

సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-ఉండి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రాన్ని కాపాడండి, దేశాన్ని రక్షించండి అని కోరుతూ సీపీఐ నిర్వహిస్తున్న బస్సుయాత్ర విజయవంతం కోరుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో ఈనెల 17,18 తేదీల్లో నిర్వహిచనున్న ప్రచార జాతా విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. శుక్రవారం ఉండి సీపీఐ కార్యాలయం వద్ద జరిగిన ఉండి మండల సీపీఐ జనరల్ బాడీ సమావేశంలో భీమారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి సీపీఐ మండల సహాయ కార్యదర్శి పూసపాటి వెంకట్రామరాజు అధ్యక్షత వహించారు. భీమారావు మాట్లాడుతూ ఈనెల 17న విశాఖలో బస్సుయాత్ర ప్రారంభమవుతుందని రాష్ట్రంలో 26 జిల్లాల్లో పర్యటించి వచ్చే నెల 8 వతేదీన తిరుపతిలో భారీ బహిరంగ సభతో సీపీఐ బస్సు యాత్ర ముగుస్తుందన్నారు. బస్సుయాత్ర ఈనెల 22 వతేదీన పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రవేశిస్తున్న సందర్భంగా తణుకులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు భీమారావు చెప్పారు. మణిపూర్ హింసాకాండ బిజెపి మతోన్మాద పాలనలో భాగమేనన్నారు. రాష్ట్రంలో జగన్ సంక్షేమ పథకాలు పేరుతో ప్రజలను మోసగిస్తున్నారన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య, సోడదాసి సరోజిని, కొడవర్తి రమేష్, పార్టీ మండల నాయకులు తమరాని శ్రీనివాస్, పతివాడ గణపతి, బందారు వాసు, దొమ్మేటి వెంకట నాగరాజు, చవ్వాకుల కుమారి, బద్దా రమేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రజాగాయకుడు గద్దర్, మణిపూర్ హింసాకాండ మృతులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

ఏఐటీయూసీ పోరాటాలలో పొగాకు పనివారు భాగస్వాములు కావాలి

- ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఏలూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానా లపై ఏఐటియుసి నిర్వహిస్తున్న పోరాటాలు, ఉద్యమాలలో పొగాకు పని వారు కూడా భాగస్వాములు కావాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు పొగాకు పనివార్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఏలూరు పట్టణ పొగాకు పనివారల సంఘం సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు జోగి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నాయని పేర్కొన్నారు. అధికధరలకు వ్యతిరేకంగా, నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని, భారతదేశ లౌకిక వ్యవస్థను కాపాడాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 15వ తేదీ మంగళవారం ఉదయం గం.10లకు ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమం జరుగుతుందని అందులో పొగాకు పనివారలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వెంకటేశ్వరరావు కోరారు. ఏఐటియుసి జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ 103 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ భారత దేశ ఉద్యోగ, కార్మిక వర్గానికి అనేక హక్కులను రాయితీలను సాధించిపెట్టిందని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు రెడ్డి శ్రీనివాస దాంగే, యూనియన్ కార్యదర్శి పుప్పాల శ్రీనివాస్, కోశాధికారి చింతపల్లి కూర్మారావు, తదితరులు మాట్లాడారు. ఏలూరు పట్టణ పొగాకు పనివారిల సంఘమునకు కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సమితి సభ్యులను సమావేశానికి పరిచయం చేశారు. సంఘానికి గౌరవ సలహాదారులుగా బండి వెంకటేశ్వరరావు, గోళ్ళ నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులుగా రెడ్డి శ్రీనివాస దాంగే, అధ్యక్షులుగా జోగి నాగేశ్వరరావు, కార్యదర్శిగా పుప్పాల శ్రీనివాసరావు, కోశాధికారిగా చింతపల్లి కూర్మారావు, తదితరులు ఎన్నికయ్యారు. సమావేశం సుమారు రెండు దశాబ్దాలుగా పొగాకు పని వారల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా, కార్యదర్శిగా పనిచేసిన బండి వెంకటేశ్వరావును గోళ్ళ నాగేశ్వరావును సత్కరించారు.

స్వాతంత్ర్యోద్యమంలో కళాకారుల పాత్ర అమోఘం

విశాలాంధ్ర -భీమవరం: స్వాతంత్రో ద్యమ స్ఫూర్తిని తెలియ పరుస్తూ 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో భీమవరం రూరల్ మండలం గుట్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, కళారంజని వ్యవస్థాపక అధ్యక్షులు జవ్వాది దాశరధి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం ప్రజల్లోకి తీసుకెళ్లటానికి కళాకారుల పాత్ర ఎంతో ఉందన్నారు. మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఎంతోమంది కళాకారులు రాత్రనక పగలనకా పాటలు, నాటకాలు, హరికథ, బుర్రకథ జానపద కళారూపాలతో ప్రజల్ని చైతన్య పరిచారన్నారు. ఆనాటి కళాకారులు స్వాతంత్ర ఉద్యమం తర్వాత సినీ రంగం వైపు వెళ్లారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా మోకా ప్రసాద్ స్మారకార్థం పోటీల్లో గెలుపొందిన కె.శ్రావణికి ప్రథమ, కె.వైష్ణవి ద్వితీయ బహు మతి, ఎస్.సందీప్ తృతీయ బహు మతులు మూడు కన్సలేషన్ బహుమ తులు అందచేశారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు కామేశ్వరరావు, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కొప్పర్తి సుబ్బారావు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు కె.సత్యవాణి, గ్రామ నాయకులు కొప్పర్తి ఆదినారాయణ ఉపాధ్యాయులు ఎం.నిర్మల. జి.ప్రకాష్ .పి. గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KALIDINDI SRI HARIVENKATA SUBRAHMANYA RAJU (New name), S/o. Krishnam raju, Resident of H.No.9-100/1, A.S.R.Nagar, Thadinada(Vill), Kalidindi (M),Eluru Dist,A.P. Hence I Have changed my Name From KALIDINDI NAGA RAJU(Old Name) To KALIDINDI SRI HARIVENKATA SUBRAHMANYA RAJU (New name) Hence after all my documents and correspondence will continue with my new name KALIDINDI SRI HARIVENKATA SUBRAHMANYA RAJU.

మహిళలు జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలి : కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం: వైయస్ఆర్ సున్నా వడ్డీతో నిరుపేద మహిళలు వ్యాపారాలు మరింత అభివృద్ధి చేసుకుని జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ దాక్టరు బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బహిరంగ సభలో వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని బటన్ నొక్కి ప్రారంభిం చారు. స్థానిక కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, వివిధ శాఖలు అధికారులు, లబ్ధిదారులు హాజరై తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వైయస్సార్ సున్నా వడ్డీ ద్వారా మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలకు ఆర్థిక పురోగతికి దోహద పడుతుందన్నారు. జిల్లా మొత్తంగా 37,187 మందికి 53.71 కోట్లు జమచేసినట్లు జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డివో కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టరు ఎమ్ఎస్ఎస్ వేణు గోపాల్, డిపియంలు కె. శ్రీనివాస్, డి. వెంకటేశ్వర రావు, సియంయం సి హెచ్ నానిబాబు, మహిళా సంఘం ప్రెసిడెంటు పి.అరుణ కుమారి, వైస్ ప్రెసిడెంటు డి. ప్రవీణ, జాయింటు సెక్రటరీ డి.ఆదిలక్ష్మి, మహిళా లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలు

విశాలాంధ్ర - ఉంగుటూరు : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి దివంగత చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు కలల సాకారంగా రూపు దాల్చింది 'అరవింద 'సమేత విద్యాలయం. మూర్తిరాజు తమ తండ్రి చింతల పాటి బాపిరాజు పేరిట ధర్మనిధిని ఏర్పాటు చేసి, సుమారు 80 విద్యాలయాలు స్థాపించి ,నిర్వహించిన మహా విద్యా దాత ఉంగుటూరు మండలం నారాయణ పురంలో వివేకానంద జడ్పీఉన్నత పాఠశాల, మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆ విధంగా రూపు దాల్చినవే. తొలినాళ్లలో ఇవి ప్రైవేటు విద్యాలయాలు. కాలక్రమేణా ప్రభుత్వ విద్యాలయాలుగా విరాజిల్లుతున్నాయి. 1972 లో అరవిందుని శత జయంతి నేపథ్యంలో ఆవిర్భవించిన ఈ డిగ్రీకళాశాల సాంప్రదాయక డిగ్రీకోర్సులతో పాటు ఆధునిక కోర్సులను బోధిస్తున్నాయి. ఈ సంవత్సరం కళాశాల స్వర్ణోత్సవ సంవత్సరం కావడంతో పూర్వ విద్యార్థులు సమాలోచనలు చేసి , పక్కా ప్రణాళికతో ఈ నెల 12 , 13 తేదీల్లో స్వర్ణోత్సవాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు.

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు అజాదిక అమృత మహోత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన నా మట్టి - నా దేశం, వీరులకు వందనం కార్యక్రమాలను విద్యార్థులు విజయవంతం చేయాలని ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన పిలుపునిచ్చారు. నా మట్టి - నా దేశం, వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమర యోధుడు, చిత్రకారుడు, కవి, రచయిత అడవి బాపిరాజు కుటుంబానికి చెందిన కాళ్లకూరి కృష్ణమోహన్‌ను కళాశాలలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ దేశ సంక్షేమం కోసం ప్రాణ త్యాగాలు చేసిన స్థానిక మహనీయులను, సాహసవంతులు, వీరులను స్మరించుకోవడం, మృత వీరుల కుటుంబ సభ్యులను సత్కరించడం మన బాధ్యతన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మి కాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాస్, డాక్టర్ అరవింద్ స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, ఎస్.ధనంజయ, ఎన్.నరసింహం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

సహనం కోల్పోతున్న ఎమ్మెల్యే దూలం



విశాలాంధ్ర -కైకలూరు : కైకలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సహనం కోల్పోయి మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌పై ఆరోపణలు చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ దళిత నాయకులు వీరాబత్తిన సుధ అన్నారు. 2014-19 లో నియోజకవర్గ అభివృద్ధిలో 50 పడకల ఆసుపత్రిని, మోడల్ పోలీసు స్టేషన్‌ను, కలిదిండి మండలం శివారు లంక ప్రాంతాల్లో ప్రజలు త్రాగు నీరు,రైతులు సాగు నీరు కోసం ఏళ్ళ తరబడి ఇబ్బందులు పడుతుంటే ఉప్పుటేరు ద్వారా మంచినీరు సముద్రం లో కలుస్తుంటే ఆలోచన చేసి కొండంగి లో ఎత్తిపోతల పథకం ద్వారా నీరందించిన ఘనత కామినేని శ్రీనివాస్ దని అన్నారు.

యువత త్యాగధనులను ఆదర్శంగా తీసుకోవాలి



విశాలాంధ్ర -కైకలూరు : దేశమునకు, రాష్ట్రమునకు, జిల్లాకు, నియోజక వర్గమునకు, గ్రామమునకు సేవ చేయాలనే తపనతో ప్రతిఒక్కరు మెలగాలని నా భూమి నా దేశం కార్యక్రమం ద్వారా నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం అర్పించటం భారతీయులుగా మనందరి విధి ముఖ్యముగా యువత మన త్యాగ ధనులను ఆదర్శంగా తీసుకుని జన్మభూమి కొరకు పాటుపడాలని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరు మండలం గోనెపాడులో ఆజాదీక అమృత్ మహోత్సవ్ వేడుకలో పాల్గొని శిలాఫలకం ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్ బత్తిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కవాతులు రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలి



విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ఈనెల 15వతేదీన నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో చేసే పోలీస్ కవాతులు రాష్ట్ర పోలీస్ అందరిలో కల్లా పశ్చిమగోదావరి జిల్లా పోలీస్ కవాతులు ఉత్తమ మైనవి అనిపించు కోవాలని జిల్లా ఎస్పి యు. రవి ప్రకాష్ పోలీస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఫరేడ్ గ్రౌండ్లో అర్మెడ్ రిజర్వ్ (ఏ.ఆర్) పోలీస్ సిబ్బంది, లోకల్, హెూం గార్డుల పెరేడ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఏ వి. సుబ్బరాజు, ఏ.ఆర్. ఆర్. ఐ శ్రీకాంత్,1వటవ పట్టణ సీఐ అడబాల శ్రీను , రెండవ పట్టణ సీఐ జి. శ్రీనివాస్, భీమవరం రూరల్ సిఐ నాగ ప్రసాద్, ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది, హెూంగార్డులు పాల్గొన్నారు.

ఎస్‌కేఎస్‌డి కళాశాలలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-తణుకు : స్థానిక ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాల (డిగ్రీ, పీజి)అటానమస్ లోని ఎన్. సి. సి విభాగం వారు శుక్రవారం మేరీమాత మేరీదేశ్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధులు, భారత స్వాతంత్ర్య పోరాట విజయం వెనుక అత్యంత శక్తివంతమైన వ్యక్తులుగా పరిగణించబడ తారని విద్యార్థినులకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు స్వచ్ఛభారత్ నిర్వహించి కళాశాల పరిసర ప్రాంతాల్లోని చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ యు. ఎల్. సుందరి భాయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ జి రమ్య, సిహెచ్ రమేష్ బాబు, ఎన్ సి సి క్యాడెట్స్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -కైకలూరు : సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలు అభివృద్ధి చెందాలన్న డా. బి.ఆర్ అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకున్న సీఎం జగన్ మహిళలలు అభివృద్ధి చెందితేనే ఈ సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళా సాధికారత పెంపొందించే దిశగా పొదుపు సంఘ మహిళలకు శుక్రవారం వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని వరసగా నాల్గవ విడతగా అందించటం శుభపరిణామమని, రేపటి భవిష్యత్తుకు మీ అందరకి ఒక ఆశాజనకంగా ఉండే రోజుగా మీమీ కుటుంబాలలో మీరందరు చల్లగా ఉంటూ ఆనందపడే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరులోని వెలుగు కార్యాలయం నందు కైకలూరు నియోజకవర్గంలోని పొదుపు సంఘాల మహిళలకు నాల్గవ విడతగా వైయస్ఆర్ సున్నా వడ్డీ రాయితీ అందించు కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణతో కలసి పాల్గొని అమలాపురంలో జరిగిన వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం అంతర్జాలం ప్రత్యక్ష ప్రసారం వీక్షించినాంతరం ఎమ్మెల్యే డిఎన్ఆర్ మరియు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కలసి ఏడు కోట్ల ఇరవై రెండు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయల నమూనా చెక్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు అడవి వెంకట కృష్ణ మోహన్, చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, మండల వ్యవసాయ మార్కెట్ అధ్యక్షురాలు దండే పుష్పలత, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, దండే రవిప్రకాష్, మారగాని గణపతి, కైకలూరు నియోజకవర్గ ఏపీఎంలు, సీసీలు, వెలుగు కార్యాలయ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఇన్వర్టరు బహూకరణ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రోటరీ వృద్ధాశ్రమానికి కొయ్యలగూడెం గ్రామానికి చెందిన మానవతా సంస్థ సభ్యుడు నిడదవోలు రామారావు 21 వేల రూపాయల విలువ గల ఇన్వెటర్ను బహుకరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కరెంటు లేని సమయంలో వృద్ధులు ఆశ్రమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి ఇబ్బందులను గమనించి ఎంతో సహృదయంతో ఇన్వర్టర్ ను బహూకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ చైర్మన్ ఎం. అప్పలరాజు, ఎం.వి అప్పారావు, మద్దు గోపాలకృష్ణ, తోట వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు శర్మ, షేక్ బాషా పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర- పాలకొల్లు: పాలకొల్లు జోన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఆజాది కా అమృత మహోత్సవ్ ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఈనెల 15, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండలాలకు సంబంధించిన సుమారు 35 ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌కు చెందిన, ఎంపిక చేసిన సుమారు 600 మంది విద్యార్థులకు శుక్రవారం పాలకొల్లు నాగరాజు పేట గురుకుల విద్యాలయాలలో వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్ విభాగాలలో థర్డ్ క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు చదువుతున్న వారందరికీ ఎలక్యూషన్, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, సాంగ్స్ కాంపిటీషన్స్ నిర్వహించారు. యలమంచిలి ఎం డి ఓ త్రిశూలపాణి, టీచర్స్ పీర్ సాహెబ్, డి వెంకటేశ్వరరావు, ఆర్ ప్రసాదు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. విద్యార్థులను మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపిక చేశారు. గెలుపొందిన విద్యార్థులకు పాలకొల్లు మండల విద్యాశాఖ అధికారి గుమ్మళ్ళ వీరాస్వామి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు జోన్ అపస్మా అధ్యక్షుడు కె.వి.కృష్ణ వర్మ, కార్యదర్శి గొర్ల శ్రీనివాస్, అపస్మ జిల్లా అధ్యక్షుడు పాపారావునాయుడు, మాజీ అధ్యక్షుడు ఆర్ వి అప్పారావు, కరస్పాండెంట్లు ఐవి సుబ్బారావు, వి సాయిబాబా, ఏ.భాను ప్రకాష్, ఏ.శ్రీమన్నారాయణ, జానకిరామ్, శ్రీరామ్, ఆర్. వెంకటేష్, వై వెంకటేష్, ఆర్.కృష్ణంరాజు పి నాయుడు, దుర్గారావు, షాజహాన్ శ్రీనివాస్, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో విద్యార్థి ఎన్నికలు

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక శాంతినగర్ పాఠశాలలో విద్యార్థులంతా తమ నాయకులను ఎన్నుకొనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారని, తద్వారా అత్యధిక ఓట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులను అనేక విభాగాలలో నాయకులుగా ప్రకటించే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.శివకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించే గొప్ప ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ సి సి ఇన్స్ట్రక్టర్, ఇండియన్ ఆర్మీకి చెందిన హవల్దార్, ఎం. అప్పలరాజు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉన్నదని, వారి సక్రమమైన ఉన్నత చదువులే దేశ ప్రగతికి ఎంతో అవసరమన్నారు. అనంతరం బాల బాలికల విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక బ్యాడ్జీలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. సభలో జోనల్ ఎకడమిక్ డీన్ జాల సంజీవ్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి

విశాలాంధ్ర -కైకలూరు : మత్తుపదార్థాలకు దూరంగా ఉండి పిల్లలను చదివించి గొప్పవాకిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైనే ఉందని డాన్ బోస్కో నవజీవన్ బాలభవన్ కైక లూరు కోఆర్డినేటర్ టి.లీలావతి, సామాజికవేత్త ఎల్. ఎస్.భాస్కరరావు, టి.అప్పారావు పేర్కొన్నారు. డాన్ బోస్కో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో ఏలూ రుజిల్లా నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు ఎస్టి (యానాదుల) కాలనీలో గురు.శుక్రవారంనాడు పిల్లలను చదివించటం, పిల్లలదుర్వి ని యోగం,గృహ హింస,మత్తు పదార్థాల దుర్వినియోగం,ప్రభుత్వపథకా లు కలిగిఉండటం వంటి విషయాలపై సమాచారం అందించి నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా లీలావతి, భాస్కరరావు, అప్పా రావు మాట్లాడుతూ, పారిశుధ్య పనులలోను, ప్లాస్టిక్ పదార్థాలను సేకరించి అమ్మటం, తదితర పన్నుల్లో సంవత్సరం పొడవునా కష్టపడి సంపాదించిన సొమ్ము ను,మత్తుపదార్థాలకు చాలామంది బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరోగ్యమే మహాబలం అని వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎస్టి కాలనీవా సులు అమ్మా జీ, పోలమ్మ, నాగ మణి, రాజు,యేసు తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ముదినేపల్లి : ప్రస్తుతం కండ్లకలక విజృంభిస్తున్న తరుణంలో ముందస్తుగా మందులు అందుబాటులో ఉన్నాయా అని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ వైద్యాధికారిణిని ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశంలో పలు శాఖలతో రివ్యూ నిర్వహించారు. ముదినేపల్లి హోమియో వైద్యాధికారిణి హేమలత మాట్లాడుతూ మందులు ముందస్తుగా పాఠశాలలకు , కళాశాలలకు , గ్రామాల్లో పంపిణీ చేసేంత స్థాయిలో మందులులేవన్నారు. ఎవరైనా ఆసుపత్రికి వస్తే మందులు అన్ని రోగాలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో గ్రామాల్లో త్రాగునీరు , పారిశుద్యంపై కార్యదర్శులు , సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన విధులతో పనులు వేగవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనుల బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయని ఏపీఎంఓ రాజు వివరించారు. డ్రైన్లు స్తంభించడం , కాలువల్లో నీరు ప్రవాహం తగ్గడంపై రైతుల సమస్యలు సభ్యులు అధికారులు దృష్టికి తెచ్చారు. ఎంపీడీవో పి మల్లేశ్వరి , తాహసిల్దార్ కె శ్రీనివాస్ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఘంటా సంధ్య , వైస్ ఎంపీపీ రాచూరి రాధ , ఎంపీటీసీలు , సర్పంచులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బయో మెడికల్ వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదకరం

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: బయో-మెడికల్ వ్యర్థాలు మానవులకు, పర్యావరణానికి ప్రమాద కరం, వీటి నిర్వీర్యంపై అందరూ విస్తృత అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శుక్రవారం స్థానిక విష్ణు కాలేజ్ ఆడిటోరియంలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై సుస్థిర అభివృద్ధి సూచికల జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం, వర్క్‌షాప్ కు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ కార్యకలాపాలన్నీ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాయని, అటువంటి వాటిలో కొన్ని వ్యర్థాలు ప్రమాదకరమైనవన్నారు. వాటిని సరైన విధానంలో నిర్వీర్యం చేయడం ఎంతో ముఖ్యమన్నారు. పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు, వ్యవసాయ, మెడికల్, తదితర వ్యర్థాలు నీరు, నేల, గాలిని కలుషితం చేస్తాయన్నారు. బయో మెడికల్ వ్యర్థాలలో కణజాలాలు, అవయవాలు, శరీర భాగాలు వంటి మానవ శరీర నిర్మాణ వ్యర్థాలు, వెటర్నరీ హాస్పిటల్స్ నుండి పరిశోధన సమయంలో ఉత్పత్తి చేయబడిన జంతు వ్యర్థాలు మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ వ్యర్థాలు, హైపోడెర్మిక్ సూదులు, సిరంజిలు, స్కాల్పెల్స్, విరిగిన గాజు వంటి వ్యర్థ పదార్థాలు, విస్మరించిన మందులు, సైటోటాక్సిక్ మందులు డ్రెస్సింగ్, బ్యాండేజీలు, ప్లాస్టర్ కాస్ట్‌లు, రక్తంతో కలుషితమైన పదార్థం, ట్యూబ్‌లు, కాథెటర్‌లు వంటి మురికి వ్యర్థాలు, ఏదైనా సోకిన ప్రాంతాల నుండి ద్రవ వ్యర్థాలు, భస్మీకరణ బూడిద, ఇతర రసాయన వ్యర్థాలు ఉంటాయన్నారు. సాధారణ జీవ-వైద్య వ్యర్థాలను శుద్ధి చేసే సదుపాయం అందుబాటులో లేని గ్రామీణ లేదా మారుమూల ప్రాంతాల్లో మాత్రమే లోతైన ఖననం ద్వారా పారవేయడం అనుమ తించ బడుతుందన్నారు. తొలుత బయో-మెడికల్ వ్యర్థాలు పై అవగాహన గోడ ప్రతిని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏయస్పి ఏవి సుబ్బరాజు, పొల్యూషన్ కంట్రోలు బోర్డు ఇ ఇ కె.వెంకటేశ్వర రావు, జిల్లా పరిషత్ సీఈవో కెవియస్ఆర్ రవి కుమార్, సిపివో కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమ శాఖ అధికారి వి.ఆదిశేషు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఏ.రామ స్వామి, డిఎంహెచ్ డి.మహేశ్వరరావు, పురపాలక సంఘం కమిషనర్లు యం శ్యామల, కె టి సుధాకర్, తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. పి సూర్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్లు, హెడ్ నర్సులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనలో పోటీపడాలి

- జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-భీమవరం: లక్ష్యాలు సాధించుటలో మండల అధికారులు పోటీపడి పని చేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశం మందిరంలో రీ సర్వే , అసైన్డ్ భూములు, సివిల్ సప్లై, కలెక్షన్స్, అడంగల్, సర్వే, ఇండ్ల స్థలాలు, భూసేకరణ, టూరిజం ప్రాజెక్టులు, స్పందన, మీసేవ ,వాటరు టాక్స్ తదితర అంశాలు పై ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు తో జిల్లా జాయింటు కలెక్టరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండలాల వారీగా అంశాల ప్రగతిని సమీక్షిస్తూ, ప్రగతిలో వెనుకబడి ఉన్న మండలాల అధికారులపై జిల్లా జాయింటు కలెక్టరు అసహనం వ్యక్తం చేసారు. వారం రోజుల్లో ప్రగతిని చూపాలని జిల్లా జాయింటు కలెక్టరు ఆదేశించారు. మండల స్థాయిలో స్పందన కార్యక్రమం అత్యంత బాధ్యతతో ప్రతి ఫిర్యాదుకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని ఈనెల 21వ తేదీ లోగా నూటికి నూరుశాతం పూర్తి చెయ్యాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా సివిల్ సప్లై అధికారి యన్. సరోజ, జిల్లా సర్వే అధికారి కె. జాషువా, తహశీల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్లు,మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: జిల్లా ఉపాధి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, సెట్ వెల్, ఏలూరు వారి సంయుక్త ఆధ్వర్యములో ఈనెల 14వ తేదీ ఉదయం గం.9లకుకు ఐ.టి.డి.ఎ కే.ఆర్.పురం నందు గల వై.టి.సి. నందు జాబ్ మేళా నిర్వహించబడునని జిల్లా ఉపాధి కల్పనాధికారి సి. మధుభుషనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించుటకు తిరుపతి జిల్లా లో శ్రీసిటీలో గల కాడ్బెరి చాకొలేట్ తయారి కంపెనీ ప్రతినిధులు హాజరుకానున్నారని, ఈ కంపెనీ లో టీం మెంబెర్ గా పనిచేయుటకు ఇంటర్ పాస్ , 18 నుండి 20 సంవత్సరలు వయసు కలిగిన ఉత్సాహవంతులు అయిన యువతీ యువకులు పాల్గొనడానికి అర్హులన్నారు. ఉద్యోగములో సెలెక్ట్ అయిన వారికి ఉన్నత చదువులకు కుడా అవకాశం ఇవ్వబడుతుందన్నారు. యువతకు ప్రభుత్వము కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరముల కొరకు 9150015264, 9666322032 నెంబర్లను సంప్రదించ వలసినదిగా జి. ప్రవీన్ కృష్ణ, నేషనల్ కెరీర్ సర్వీసు జిల్లా కోఆర్డినేటర్ తెలిపారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-నల్లజర్ల: నల్లజర్ల మండలం పోతవరం జడ్పీ ఉన్నత పాఠ శాలను ఉమ్మడి పశ్చిమ గోదావరి జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, విద్యార్థులు మౌళిక వసతులు, తరగతి గదులు, మరుగుదొడ్లు గురుంచి నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్, నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో అధనపు తరగతి గదుల నిర్మాణం కోసం రూ.2 లక్షలు జిల్లా పరిషత్ నిధులు నుంచి విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలో క్రీడా ప్రాంగణం వర్షం నీటికి మునిగిపోతుందని విద్యార్థులు చెప్పగా స్కూల్ గ్రౌండ్ సమస్యకు తగు పరిష్కారం చేస్తానన్నారు. విద్యార్థులు అందరూ బాగా చదివి తల్లి ండ్రులకు ఉపాధ్యాయలకు మీ స్కూల్ కి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల జడ్పీటీసీ ముప్పిడి లక్ష్మి, గ్రామ సర్పంచ్ నూతుకుర్తి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌గా శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : పోలవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా బోధ శ్రీనివాసరెడ్డి శుక్రవారం కొయ్యల గూడెంలో ప్రమాణ స్వీకారం చేశారు. పిరాజువరం నుండి ద్విచక్ర వాహనాలు, కార్లతో ర్యాలీగా జీలుగుమిల్లి నుండి రౌతు గూడెం మీదుగా కొయ్యలగూడెం భారీ ర్యాలీతో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. జీలుగుమిల్లి మండలం నుండి మరో డైరెక్టర్‌గా దాకారపు సాయి లక్ష్మి కూడా ప్రమాణ స్వీకారం చేశారు. బోధ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఏఎంసీ డైరెక్టర్గా నన్ను నియమించిన పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్సు పోచమ్మ, చందా ప్రసాద్, వనమా రామకృష్ణ, సున్నం సురేష్ కక్కిరాల రాము శ్యామల సుబ్బారెడ్డి తమ్మ మురళీధర్ రెడ్డి సూరిశెట్టి ఏసుబాబు తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటింటా మహిళా శక్తి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : తెలుగుదేశం పార్టీ మినీ మహానాడుమేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి మహిళలకు ఎంతో చేయూత ఇస్తుందని ఆర్థికంగా ఆ కుటుంబం స్థిరపడుతుందని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముమ్మిడివరం మండలం కర్రివానిరేవు, మర్లపాలెం, బూరుగు పేట గ్రామంలో ముమ్మిడివరం మండల టిడిపి అధ్యక్షులు అర్థాన్ని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం లోనూ ప్రతి గ్రామంలో ఉన్న మహిళల దగ్గరికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మహాశక్తి పథకాలు గురించి తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాట్ల పృథ్వీరాజ్, ముమ్మిడివరంమాజీ మార్కెటింగ్ చైర్మన్ గొల్లకోటి దొరబాబు, ముమ్మిడివరం మండల మహిళా అధ్యక్షురాలు మట్ట సుభాషిని రాహుల్, దొమ్మేటి రమణ కుమార్, తాడి నరసింహారావు, పొన్నమండ రామలక్ష్మి, దాసరి జగదీశ్వరి, మెండి కమల, టేకుమూడి అనంతలక్ష్మి, కొండేటి వెంకటలక్ష్మి, సాకా సీతాదేవి, కుడిపూడి మల్లేశ్వరి, చిక్కాల అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం: రఘుదేవపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ నూతన అధ్యక్షుడుగా నిడదవోలు శ్రీనివాసు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ రైతులకు ఏ అవసరం వచ్చినా ఎల్లపుడూ అండగా ఉంటూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా గారికి ధన్యవాదాలు తెలిపారు. రైతులు కూడా సొసైటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామకృష్ణ, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారంటీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - అనపర్తి : టిడిపి మినీ మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారంటీ లో భాగంగా టిడిపి మహిళా నేతలు "మహాశక్తి" ప్రచార కార్యక్రమాన్ని నియోజకవర్గ కేంద్రం అనపర్తిలో గోవిందరెడ్డి పేట, బాబా నగర్, శేషయ్యమ్మ నగర్ అంజిరెడ్డి నగర్, షారోన్ పురంలో నిర్వహించారు. టిడిపి మహిళా నేతలు ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారంటీ సూపర్ సిక్స్ తో మహిళలకు కలిగే లబ్ధిని వివరించి రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి వేణమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సూర్యకుమారి, జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కర్రి శేషారత్నం, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గౌతమి, సుభాషిని, సత్య గౌరి, మల్లీశ్వరి, త్రివేణి, సర్పంచ్ నాగవేణి కుమారి (ఆరికరేవుల) తదితరులు పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలకు పోడియం బహూకరణ

విశాలాంధ్ర - గోకవరం : చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలి అన్న ఉద్దేశంతో అందర్నీ తీర్చిదిద్దిన పాఠశాలకు పోడియంను బహుకరించారు శివ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 1989 -1990లో స్నేహితులతో కలిసి పదవ తరగతి చదువుకున్నామని, 30 సంవత్సరాల తర్వాత అందరూ కలిసి గెట్ టుగెదర్ పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు చదివిన పాఠశాలకు ఏదైనా మంచి చెయ్యాలి అన్న ఉద్దేశంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పోడియం బహూకరించామని తెలిపారు. శివ వెల్ఫేర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు పిఎస్ రెడ్డి మాట్లాడుతూ మంచి సంకల్పంతో గ్రామంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. శివ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సుమారు 150 మంది సభ్యలతో కూడిన బృందం ఈ సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకచర్ల రవి, మారిశెట్టి నాగేశ్వరరావు, పచ్చిపులుసు, రాఘవేంద్రరావు. మహిపాలా సతీష్, బత్తుల రాయుడు, నాగులకొండ వీరభద్రం, అద్దంకి వెంకటేశ్వరరావు, రామోజీ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్యోద్యమ లక్ష్య సాధనకోసం మెరుగైన విద్యనభ్యసించాలి

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం స్వాతంత్ర్యోద్యమ లక్ష్య సాధన కోసం విద్యార్థులంతా మెరుగైన విద్యను అభ్యసించాలని అంగరలోని శ్రీసిద్ధార్థ కళాశాలల చైర్మన్ వాకా దివ్య శేఖర్ అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో శుక్రవారం 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు 77వ ఆకృతిలో నిలుచుని దేశభక్తిని చాటుకున్నారు. మువ్వన్నెల జెండా చేతబట్టి భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడుతామంటూ నినాదాలు చేశారు. భారతదేశం అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలంటూ శ్రీసిద్ధార్థ కళాశాల కరస్పాండెంట్ వాకా రాజా ఆకాంక్షించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను నిత్యం స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ పి రమణ, అధ్యాపక సిబ్బంది, జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంపీవీ విభాగంలో టీకేఎం రూమియన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాజమండ్రి: ఎం పీ వీ సెగ్మెంట్లోకి తాము నూతనంగా విడుదల చేసిన విడుదల చేసిన రూమియన్ నిలుస్తుందని టీ కే ఎం ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. టొయోటా కిర్లోస్కర్ మోటార్ రూమియన్ ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ విభిన్నమైన వినియోగదారు ప్రాధాన్యతలు అనుగుణంగా పెట్రోల్ వేరియంట్‌కు 20.51 కిమీ/లీటర్, దాని సీ ఎన్ జీ వేరియంట్‌కు 26.11 కిమీ/కేజీ అద్భుతమైన ఇంధన సామర్థ్యాన్ని నిర్ధారిస్తుందన్నారు . మాన్యువల్ ఆటోమేటిక్ ఔత్సాహికులిరువురికీ అందుబాటులో ఉందని, పూర్తి సరికొత్త టయోటా రూమియన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మృదువైన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికతో సౌకర్యవంతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. దీని స్టైలిష్, ప్రీమియం బాహ్య డిజైన్, విశాలమైన సౌకర్యవంతమైన ఇంటీరియర్‌లతో, పూర్తి సరికొత్త టయోటా రూమియన్ కుటుంబ ప్రయాణ అవసరాలకు అనువైన ఎంపికగా నిలుస్తుందన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ టయోటా ఐ-కనెక్ట్, స్మార్ట్‌ఫోన్ స్మార్ట్‌వాచ్ కనెక్టివిటీ, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటోతో కూడిన అధునాతన 17.78 సెం.మీ స్మార్ట్‌ప్లే కాస్ట్ టచ్‌స్క్రీన్ ఆడియో, యాపిల్ కార్ ప్లే ఆర్కామిస్ సరౌండ్ సెన్స్ వంటి టెక్ ఫీచర్‌లను అందిస్తోందన్నారు. పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ దాని ప్రపంచ-స్థాయి భద్రతా పరికరాలు, సరిపోల్చలేని రీతిలో అమ్మకం తరువాత సేవలు మ ఇబ్బంది లేని యాజమాన్య అనుభవాన్ని అందించే 3 సంవత్సరాలు/1,00,000 కిమీల ప్రామాణిక వారంటీతో వస్తుందని చెప్పారు.

మాక్స్ ఫ్యాషన్స్ స్టోర్స్ లో ఫ్రీడమ్ షాపింగ్ ఫెస్టివల్ సందడి

విశాలాంధ్ర-రాజమండ్రి : మాక్స్ ఫ్యాషన్స్ ఫ్రీడం ఫెస్టివల్ ను ప్రారంభించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్రీడమ్ షాపింగ్ ఫెస్టివల్ సందర్భంగా మరెక్కడా లేని విధంగా ఫ్యాషన్ ప్రియుల కోసం అద్భుతమైన ఆఫర్ లను అందిస్తుంది. ఆగస్ట్ 11 నుండి ఆగస్ట్ 15 వరకు ఈ ఫెస్టివల్ అన్ని మ్యాక్స్ షోరూమ్స్ లో అందుబాటులో ఉంటుంది. ఇందులో భాగంగా ఎంపిక శ్రేణి పై 1 కొంటె 1 ఉచితంగా పొందే ఆఫర్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. రాయితీ ఆఫర్‌లతో మీ వార్డ్‌రోబ్‌ను అప్‌గ్రేడ్ చేయడంలో థ్రిల్‌ను అనుభవించాలని కోరుతోంది.

మినీ జాబ్ మేళాలో 33 మంది అర్హత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన మినీ జాబ్ మేళా లో 33 మందిని ఆయా సంస్థలు ఎంపిక చేసుకొని ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు జిల్లా నైపుణ్యాధికారి ఎం. కొండలరావు తెలిపారు. శుక్రవారం నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు గాను చేపడుతున్న "జాబ్ మేళా" లో భాగంగా జిల్లాలోని బొమ్మూరు సందు గల న్యాక్‌లో "మినీ జాబ్ మేళ" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మినీ జాబ్ మేళా లో 3 కంపెనీలు పాల్గొన్నాయని 67 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 33 మందిని ఆయా కంపెనీలు ఎంపిక చేసి ఉద్యోగావకాశాలు కల్పించాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ (నాక్) జున్నూరి రాజు, ప్లేసెమెంట్ ఎగ్జిక్యూటివ్ రాజ్ కుమార్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

18న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : కొత్తపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 18వ తేదీన సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో అబ్రహం లింకన్ శుక్రవారం తెలిపారు. 18వ తేదీన నిర్వహించు సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరుకావాలని లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు సర్పంచులు హాజరుకావాలని కోరారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - ఆలమూరు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు వ్యాఖ్యానించారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో రక్తహీనత లోపం తలెత్తకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషకాహార కిట్లను అందిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. శుక్రవారం గుమ్మిలేరులో పౌష్టికాహార కిట్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మావతి, అంగన్వాడి, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ పించనుదారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా సలాది సాయి సత్యనారాయణ

విశాలాంధ్ర - కాకినాడ : విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్ ద్వితీయ రాష్ట్ర మహాసభ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కాకినాడకు చెందిన సలాది సాయి సత్యనారాయణను ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యునిగా రాజమహేంద్రవరం నకు చెందిన వి లక్ష్మయ్యను ఎన్నుకోవడం జరిగింది. సలాది సాయి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షన్ దారుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నిక పట్ల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సంజయ్‌శ్రీ, అధ్యక్షుడు గట్టి రామారావు, లైబ్రేరియన్లు ములంపాక శ్రీనివాసరావు, రేపాక వెంకటరాము, జిల్లా పెన్షనర్స్ హర్షం వ్యక్తం చేశారు.

అవయవ దానం మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర - కరప : అవయవ దానం మరొకరికి ప్రాణదానం అని ప్రముఖ వైద్యులు డాక్టర్ బొండా వెంకన్నా రావు పేర్కొన్నారు. జన రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో 13వ తారీకున ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును వేలంగి గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ అప్పలరాజు, వేలంగి పంచాయతీ ప్రథమ పౌరుడు సవిలే నీలిమ రాజేష్, ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సాక శ్రీనివాస్, కాకినాడ అవయవదాన సంస్థ అధ్యక్షులు వితరణశీలి బాదం బాలకృష్ణ, దాదాపు 200 మంది జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు. సభ అనంతరం కొందరు విద్యార్థిని విద్యార్థులు అవయవదానం చేయడానికి అంగీకారం తెలిపారు.

పెంపుడు కుక్కకు సంతాప సభ, విందు

విశాలాంధ్ర-పోడూరు: మండలంలోని పెనుమదంలో సిద్ధాంతి ముద్దాల రాంబాబు ఇంట్లో గత 15 సంవత్సరాలుగా ఎంతో అపురూపంగా పెంచిన కుక్క సాయి వారం రోజుల క్రితం కన్నుమూసింది. కుటుంబ సభ్యులందరితో ఎంతో అనుబంధం పెనవేసుకున్న సాయి మరణం ఆ కుటుంబం వారితో పాటు ఇరుగు పొరుగు వారిని కలిచివేచింది. ఈ సందర్భంగా కుక్క సాయి సంస్మరణకు గురువారం ఇంటి ఆవరణలో సంతాప సభ ఏర్పాటు చేశారు. కుక్క సాయి చిత్రపటానికి ప్రైవేట్ టీచర్ ముద్దాల పద్మ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సభలో పాల్గొన్న స్థానికులు, విద్యార్థులు సాయి ఆత్మ శాంతికి మూడు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ముద్దాల రాంబాబు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుండి కుక్క సాయితో తమ కుటుంబం సభ్యులకున్న అనుబంధాన్ని తమ పట్ల కుక్క సాయి చూపిన విశ్వాసాన్ని వివరించారు.

ఈ పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - శంఖవరం : ప్రతి రైతు మీరు పండించిన పంటలను సర్వే నెంబర్లతో సహా ఈ పంట ఈ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఉద్యానవన శాఖ సహాయకులు శ్యాంసుందర్ తెలిపారు. శుక్రవారం శంఖవరం మండలం మండపం పొలాలలో రైతులు వేసిన పంటలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా రైతులతో శ్యామ్ మాట్లాడారు వరి, చెరుకు, అరటి, మిరప, ప్రత్తి,కంది, వంగ, టమాటా తదితర పంటలను సర్వే నెంబర్లతో సహా నమోదు చేయించుకున్నట్లయితే బీమా, బ్యాంకు రుణాలు ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు నష్టపోతే నష్టపరిహారం రాయితీ యంత్ర పరికరాలు, ఎరువులు, పురుగుమందులు అన్ని రైతులకు సులభంగా వర్తిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నక్కా మాణిక్యాలు, నక్కా నాగేశ్వరరావు ఉన్నారు.